తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాదాద్రి భువనగిరి

మంగళవారం
30 సెప్టెంబర్ 2025

పేజీలు : 8

Follow :

# ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల కోసం కట్టుబడి పనిచేస్తుంది

- జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనానికి శంకుస్థాపన
- రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఈనాడు సహాయనిధి ఆధ్వర్యంలో నిర్మాణం

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 29 (జనంసాక్షి)** మండలం లోని జలగం నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి సోమవారం లెక్చరర్స్ కాలనీలో శంకుస్థాపన జరిగింది. మున్నేరు వరదలతో పాడైన పాఠశాల భవనం స్థానంలో రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఈనాడు సహాయనిధి ఆధ్వర్యంలో నిర్మించనున్న ఈ కొత్త భవనానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ శ్రీజ, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస రెడ్డి, ఈనాడు యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఈనాడు కేవలం పత్రిక మాత్రమే కాదని, సమాజానికి అండగా నిలిచే శక్తిగా నిలుస్తోందని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశంలో ఎక్కడైనా విపత్తు సంభవించిన వెంటనే ఈనాడు సహాయనిధి ద్వారా బాధితులను ఆదుకోవడం, అవసరమైన చోట సాయం అందించడం వారి ప్రత్యేకత అని గుర్తు చేశారు. మున్నేరు వరదలతో తీవ్రంగా దెబ్బతిన్న ఈ పాఠశాల కోసం కేవలం 13 నెలల్లోపే రూ.2 కోట్ల వ్యయంతో కొత్త భవనం నిర్మించడానికి ముందుకు రావడం వారి సేవా తపనకు నిదర్శనమని కొనియాడారు.ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల కోసం కట్టుబడి పనిచేస్తుందని, అయితే ప్రభుత్వంతో పాటు సమాజం నుండి కూడా ఇలాంటి సేవా దృక్పథం అవసరమని మంత్రి పేర్కొన్నారు. ఈనాడు యాజమాన్యం చూపుతున్న ఉదాత్తత, సిబ్బంది అంకితభావం ప్రశంసనీయమని, సమాజంలో ఇలాంటి ఆలోచన మరింత విస్తరించాలని అభిప్రాయపడ్డారు. భూకంపం, వరద, అగ్నిప్రమాదం వంటి విపత్తుల సందర్భంలో ఈనాడు సహాయనిధి ద్వారా వెంటనే ముందుకు వచ్చి బాధితులకు అండగా నిలవడం వారి సేవాతత్పరతకు నిదర్శనమని పేర్కొన్నారు. పాఠశాలల నిర్మాణం, ఆసుపత్రులకు సాయం, బాధిత కుటుంబాలకు తోడుగా నిలవడం వంటి ఎన్నో కార్యక్రమాల్లో ఈనాడు ముందంజలో ఉందని ప్రశంసించారు. ఇది కేవలం సేవ మాత్రమే కాదని, సమాజం పట్ల ఉన్న నిజమైన కట్టుబాటు అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.





# హైవే పై రోడ్డు పై ఘోర ప్రమాదం

## ముగ్గురు మృతి..!



**చింతపల్లి, సెప్టెంబర్ 29(జనంసాక్షి)** చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామ ప్రధాన రహదారిపై సోమవారం సాయంత్రం సమయంలో ఆటో, కారు ఎదురెదురుగా బలంగా ఢీకొనగా ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు.హైదరాబాదు నుండి దేవరకొండ మండలం మట్టిక తండా సొంత గ్రామానికి వస్తుండగా హైదరాబాద్ వెళుతున్న కారు బలంగా ఢీకొట్టగా మట్టిక తండాకు చెందిన రాత్లా వత్ భాస్కర్ 24, రాత్లావత్ వినోద్ 26, ఉల్చర్ల తండాకు చెందిన రవి 22, దుర్మరణం చెందారు..ఆటోలో ఉల్చర్ల తండాకు చెందిన జర్పుల కృష్ణకు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీసులు మృతదేహాలకు పంచనామా నిర్వహించి దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నామని చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపారు....

## స్థానిక సంస్థల ఎన్నికలకు

# ఎలక్షన్ కోడ్ ప్రారంభం

## పాటించవలసిన నిబంధనలు..



**మునగాల, సెప్టెంబర్ 29( జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రవర్తన నియమావళి ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలవుతుందని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం అన్ని రాజకీయ పార్టీలకు పోటీ చేసే అభ్యర్థులకు స్థానిక ఎన్నికలతో సంబంధం ఉన్న ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తిస్తుందని మండల పరిషత్ అధికారి రమేష్ దీన్ దయాళ్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక ప్రకటన ద్వారా ఎన్నికల ఫలితాలు ప్రకటించేంతవరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, ఏ పార్టీ గాని ఏ అభ్యర్థి అయినా గాని విభేదాలకి పరస్పర ద్వేషానికి తావు ఇవ్వకుండా వివిధ కులాలు మతాల మధ్య భాషల మధ్య విభేదాలు సృష్టించే కార్యక్రమాలలో పాల్గొనరాదని హెచ్చరించారు. జాతి మతం కులం ప్రాంతం ప్రాతిపదికగా ఓటు వేయమని కోరరాదన్నారు. ఎన్నికల ప్రచారానికి ప్రార్థన మందిరాలు దేవాలయాలు మసీదులు చర్చి లాంటి ప్రదేశాలను వేదికలుగా వాడుకొనకూడదని, వ్యక్తిగత జీవితాలపై వాస్తవాలను రూఢీ పరచుకోకుండా ఎలాంటి వ్యక్తిగత ఆరోపణలు చేయరాదన్నారు. ఒక రాజకీయ పార్టీపై విమర్శలు చేసేటప్పుడు అవి పార్టీ విధానాలకు కార్యక్రమాలకు గత చరిత్రకు మాత్రమే కట్టుబడి ఉండాలని, అంతేగాని వాస్తవాలు తెలుసుకోకుండా ఎలాంటి నిరాధార ఆరోపణలు చేయరాదన్నారు. పోటీ చేయు అభ్యర్థుల వ్యక్తిగత నివాసాల వద్ద



## ఎన్నికల కమిషన్ ఆదేశాలకు లోబడి

# విధులు నిర్వహించాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): గ్రామ పంచాయతీ,ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున అధికారులు ఎన్నికల కమిషన్ ఆదేశాలకు లోబడి విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లో జిల్లా అధికారులతో మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చినందున ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పకుండా పాటించాలని అన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని కొత్తగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం, గ్రౌండింగ్ వంటివి చేయకూడదని తెలిపారు.అధికారులు, సిబ్బంది ప్రజాప్రతినిధులతో ఎలాంటి సమావేశాలు, అధికారిక కార్యక్రమాలు, సమీక్షలు నిర్వహించకూడదని,వారితో

మిగతా 2లో

# తాళ్ల వెంకటేశ్వర్లు ఔదార్యం

## పేదలకుబియ్యంకిరాణసామాగ్రి పంపిణీ



వేములపల్లి సెప్టెంబర్ 29 (జనంసాక్షి): ఆమనగల్లు గ్రామ ప్రజలందరి ముఖాలలో చిరునవ్వులు చూడాలన్నదే టివిటి ఫౌండేషన్ ధ్యేయమని శ్రీశ్రీశ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ, టివిటి ఫౌండేషన్ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో శ్రీశ్రీశ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయం, టివిటి ఫౌండేషన్ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు ఆర్థిక సహకారంతో విజయదశమి దసరా పండుగ సందర్భంగా గ్రామంలోని పేద ప్రజలకు బియ్యంతో పాటు కిరాణం కిరాణం సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పుర్రప్రముఖులు మాట్లాడుతూ ఆమనగల్లు గ్రామంలో నిరాదరణకు గురైనవది మందిని గుర్తించి ప్రతి రోజు టిఫిన్ బాక్సులలో సమయానికి మూడు పూటలు సరిపోను అన్నం పంపిణీ చేసి పేదల ఆకలి తీర్చడం అభినందనీయం అన్నారు. అదే విధంగా గ్రామంలోని పేద ప్రజల విద్య వైద్య ఖర్చులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ సామాజిక ఆధ్యాత్మిక సేవా కార్య క్రమాలలో పాలుపంచుకుంటున్న తాళ్ల వెంకటేశ్వర్లు – అశోకకుమారి దంపతుల ఔదార్యం మరువలేనిదన్నారు.టివిటి ఫౌండేషన్ భవిష్యత్తులో గ్రామ అభివృద్ధి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ తాజామాజీ సర్పంచ్ వల్లంపట్ల రూన్సీ ప్రవీణ్ , తాజా మాజీ ఉపసర్పంచ్ కోల సైదులు, శ్రీశ్రీశ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్లు ఎలకపల్లి వెంకటేష్ , కోల మిన్నయ్య , ఐఎన్ టియు సి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్, నాయకులు మేక మాణిక్యం, మేక జయరాజు, ముండ్ల గురువయ్య, ముండ్ల కళ్యాణ్ యాదవ్, టివి టి ఫౌండేషన్ సభ్యులు ముండ్ల లింగస్వామి పేర్ల గోపి ,లింగరాజు, అఖిల్ ,కోలగోపి, మధ్య బోయిన లింగరాజు, రమేష్ ,మహేష్, కార్తీక్ , రాకేష్, సాయి, శివ, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు ఎలక్షన్ కోడ్ ప్రారంభం

వారి అభిప్రాయాలకు లేదా కార్యక్రమాలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు లేదా పికటింగులు ఎట్టి పరిస్థితుల్లో నిర్వహించరాదన్నారు. ఒక ప్రైవేటు, ప్రభుత్వ భవనాన్ని ఆ భవన యజమాని సంబంధిత అధికారి నుండి వ్రాత పూర్వకంగా ముందస్తు అనుమతి పొందకుండా ఆ భవనంపై ఏ పార్టీ గాని అభ్యర్థిగాని వారి అనుచరులు గాని పార్టీ అభ్యర్థి జెండాను పాతుటకు నోటీసు పోస్టర్లు అతికించుట స్లోగన్లు వ్రాయటం చేయరాదని, ఒకవేళ ఈ విషయంలో తగు అనుమతి పొందినట్లయితే రాతపూర్వకమైన అనుమతి పత్రం యొక్క కాపీని వెంటనే సంబంధిత ఎన్నికల అధికారికి పంపాలన్నారు. ముద్రించే ప్రచురణ కర్త పేరు చిరునామా పేర్కొనకుండా ఏదైనా పోస్టరు కరపత్రము సర్కులర్ ప్రకటనలు ముద్రించుట లేదా ప్రచురించుట తప్పనిసరి అన్నారు. బహిరంగ సభలు ఊరేగింపులు నిర్వహించడం, నిషేధం స్థానిక అధికారుల నుండి అనుమతి తీసుకోవాలని, అనుమతి తీసుకున్నా గాని లౌడ్ స్పీకర్లు ఉదయం 6 గంటల నుండి 10 గంటల మధ్య మాత్రమే ఉపయోగించాలని, అనుమతి లేని లౌడ్ స్పీకర్ జప్తు చేయబడుతుందన్నారు. ఆసుపత్రుల్లో రోగులకు, ఇతరులకి శబ్ద కాలుష్యం కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఊరేగింపులకి అనుమతి తప్పనిసరి పోలింగ్ కేంద్రాలలో ఓటు వేసే వ్యక్తులు తప్ప రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన చెల్లుబాటు అయ్యే అనుమతి పత్రాలు లేకుండా పోలింగ్ కేంద్రాల్లో ఏ వ్యక్తి కూడా ప్రవేశించరాదన్నారు. పోటీ చేసే అభ్యర్థులు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటన ద్వారా నిర్ణయించిన ఖర్చుకు మించి అధిక ఖర్చు చేయరాదని, ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల సమయంలో పూర్తిగా నిష్పక్షపాతంగా ఉండాలని, పోటీ చేస్తున్న అభ్యర్థి లేదా రాజకీయ పార్టీకి అనుకూలంగా లేదా వ్యతిరేకంగా ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రచారం చేయరాదన్నారు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలలో పాల్గొనరాదన్నారు. మీ(గ్రామాలలో, కార్యాలయాలలో రాజకీయ నాయకుల ఫొటోలు, ఫ్లెక్సీలు వెంటనే తీసేయాలన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

నేరేడుచర్ల (జనంసాక్షి ):



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగరంగ వైభవంగా జరుపుకునే పండుగ బతుకమ్మ చివరి తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మగా గౌరమ్మని కొలుస్తారు.చివరి రోజు అత్యంత పెద్దదిగా తయారు చేసి ఆట పాటలతో సందడి చేశారు.చివరి రోజున వేడుకను ఊరు వాడ దద్దరిల్లేరా పండుగను ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ సంబరాలు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో చివరి రోజు బతుకమ్మతో ఘనంగా జరుపుకున్నారు.పట్టణంలో విజయ దుర్గ ఆలయంలో,విద్య నగర్ రామాలయం,రామాపురం రామాలయం,కమల నగర్ రామాలయం వద్దకు ఆడబిడ్డలు, మహిళలు,చిన్నారులు సాంప్రదాయ పట్టుబట్టల వస్త్రధారణలో రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి డప్పు వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా విజయ దుర్గ ఆలయం వద్దకు తామెంతో ప్రేమగా పేర్చుకుని తీసుకుని వచ్చిన బతుకమ్మలను ఒకచోట చేర్చి పూజలు చేసినారు.అనంతరం బతుకమ్మ పాటల మధ్య కోలాటాలతో ఉత్సాహంగా నృత్యం చేసినారు.ఈ దృశ్యం తెలంగాణ సంస్కృతి ఎంత గొప్పదో చూపరులకు ప్రస్ఫుటం చేసింది.చిన్నారులు బతుకమ్మలను ఎత్తుకొని సంబరపడ్డారు.పట్టణంలో మహిళలందరూ ఒకచోట కలవడం వారికి ఎంతో ఆనందాన్ని కలిగించిందని అన్నారు.కోలాటం నృత్యాల అనంతరం చెరువులో కుంటలలో తాము తీసుకొచ్చిన బతుకమ్మలను నిమజ్జనం చేశారు. సద్దుల బతుకమ్మతో తొమ్మిది రోజులపాటు వైభవంగా సాగిన బతుకమ్మ ఉత్సవాలు ముగిశాయి.




## ఆత్మ రక్షణకు కరాటే ఎంతో అవసరం

### కరాటే బెల్టులను ప్రధానం చేసిన డీఎస్పీ ప్రసన్నకుమార్

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): ప్రస్తుత సమాజంలో బాలబాలికలకు కరాటే శిక్షణ ఎంతో అవసరమని,కరాటే ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందని సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్ అన్నారు.సుమన్ షోటో ఖాన్ కరాటే స్పోర్ట్స్ దూ అకాడమీ ఆధ్వర్యంలో కరాటే మాస్టర్ జెవి.రమణచే శిక్షణ పొందిన కరాటే విద్యార్థులకు సోమవారం బేబీ మూన్ పాఠశాలలో బెల్టులు, ప్రశంసపత్రాలు అందజేసి మాట్లాడారు.తల్లిదండ్రులు తమ పిల్లలు చెడు మార్గంలో పయనించకుండా కరాటేతో పాటు ఇతర కార్యక్రమాల్లో శిక్షణ ఇప్పించడం ఎంతో అవసరం అన్నారు.కరాటే మాస్టర్ చిన్న ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొందిన విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభ కనబరచడంతో పాటు శిక్షణ పూర్తి చేసుకొని బెల్టులు అందుకోవడం అభినందనీయమని అన్నారు.డాక్టర్ రామ్మూర్తి యాదవ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ మాట్లాడుతూ కరాటే విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వానికి ఎంతో ఉపకరిస్తుందన్నారు.కరాటే శిక్షణ ప్రశంసపత్రాలతో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు కూడా ఉన్నాయని తెలిపారు. బాలబాలికలకు కరాటే పోటీల్లో శిక్షణ ఇవ్వడంతో పాటు ఇతర పోటీల్లో పాల్గొనేలా చేసి వారి ప్రతిభకు పదును పెడుతున్న కరాటే మాస్టర్ చిన్నాను అభినందించారు.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ చిన్న,ఆర్.సంతోష్,రిషికేష్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## ఎన్నికల కమిషన్ ఆదేశాలకు లోబడి విధులు నిర్వహించాలి

సమావేశాలలో పాల్గొనకూడదని చెప్పారు.ఇది వరకే ప్రారంభించిన ప్రభుత్వ పథకాలు, అమలవుతున్న పథకాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.జిల్లా అంతటా గ్రామపంచాయతీ, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు.ప్రత్యేకించి ముఖ్యమైన తాగునీరు, వైద్యం తదితర అత్యవసర పనులు కొనసాగుతాయని చెప్పారు.గ్రామపంచాయతీ ఎన్నికలు,ఎంపిటిసి,జడ్పిటిసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయి వరకు అధికారులు అందరూ సిబ్బంది ఎన్నికల నియమ నిబంధనలపై పూర్తిగా స్పష్టత కలిగి ఉండాలని ఆదేశించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినందున జిల్లా వ్యాప్తంగా ఎక్కడ రాజకీయ పార్టీలకు సంబంధించిన ,ప్రభుత్వ పథకాలకు సంబంధించిన హోర్డింగులు, కటౌట్లు ,పోస్టర్లు, బ్యానర్లు ఉండకూడదని స్పష్టం చేశారు.గ్రామపంచాయతీ,ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న దృష్ట్యా వచ్చే సోమవారం నుండి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు.నవంబర్ 11 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని, అప్పటి వరకు ప్రజావాణి కార్యక్రమం జరగదని,అందువలన జిల్లా ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, వినతులను సమర్పించేందుకు జిల్లా కేంద్రానికి రావద్దని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో హౌసింగ్ శాఖ పిడి సిద్దార్థ, సీపీఓ కిషన్,డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిసిఓ పద్మ, సంక్షేమ అధికారులు దయానంద రాణి, శంకర్, శ్రీనివాస్,నరసింహారావు, సూపరింటెండెంట్లు, అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్ 2 లో ఎంపికైన రాజశేఖర్ రెడ్డి కి గ్రామస్థుల సన్మానం

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 29(జనం సాక్షి):** భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి కంచర్ల రాజశేఖర్ రెడ్డి ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాల్లో తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (పరిపాలన విభాగం) గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీనివాస్, తోట బాబు, బందారపు నవీన్, దోసపాటి నరసింహ, ముద్దగోని నరసింహ, బందార పెద్ద నరసింహ, పెరుమండ్ల దానయ్య, బండి సదానందం, ఆముదాల నరసింహ, గ్యార శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన తెగల మధ్య విభేదాలు సృష్టించే పార్టీలకు స్థానిక ఎన్నికలలో బుద్ధి చెప్పండి

## తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రవినాయక్



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 28,( జనం సాక్షి)**
గిరిజన తెగల మధ్య వైరుధ్యాల సృష్టించే పార్టీలకు స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, జిల్లా అధ్యక్షుడు బానోత్ నాగేశ్వరరావు కోరారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా ఎస్టీ జాబితాలో ఉన్న లంబాడి గిరిజనులను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సోయం బాబురావు, తెల్లం వెంకట్రావు లు డిమాండ్ చేయడం రాజ్యాంగ వ్యతిరేకమన్నారు.గత పార్లమెంటు,అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిజెపి పార్టీ పార్లమెంటు సభ్యుడిగాఉన్న సోయం బాబురావు ద్వారా లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేయిస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టించి బిజెపి లబ్ధి పొందిందని అన్నారు.అదే సోయం బాబురావు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి అదే వైఖరిని అనుసరిస్తూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో కేసు వేయడం, ఆ పేరుతో విద్వేష ప్రసంగాలు చేస్తూ గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టిస్తున్నారనిఆరోపించారు.వీరు వ్యక్తిగతంగా చేస్తున్నారా లేక కాంగ్రెస్ పార్టీ విధానమా అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో కేసు వేశామనే పేరుతో సోషల్ మీడియాలో అవాస్తవాలు మాట్లాడుతూ,విద్వేషాలను రెచ్చగొడుతూ ఘర్షణ సృష్టించే వారిపట్ల రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాల కొరకు బిజెపి,కాంగ్రెస్ పార్టీల మాయలో గిరిజనులు పడోద్దని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో బాబు నాయక్, శ్రీను, రవి, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక' పోరుకు మోగిన నగారా.. ఎన్నికల షెడ్యూల్ విడుదల

## తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు

## మర్రిగూడ ఎంపీడీవో మునయ్య

మర్రిగూడ, సెప్టెంబర్ 29 (జనంసాక్షి)
రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని మర్రిగూడ ఎంపీడీఓ జి.మునయ్య తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచా తప్పకుండా పాటించాలన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని కొత్తగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం వంటివి చేయకూడదని తెలిపారు. రాజకీయాలను వ్యక్తం చేసే ఫ్లెక్సీలు, రాజకీయ పార్టీ జండాలను తొలగించాలని సిబ్బందికి సూచించారు. కోడ్ ఉల్లంఘన చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

# పోచంపల్లి లో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 29 (జనం సాక్షి):
పట్టణం, మండల వ్యాప్తంగా సోమవారం సద్దుల బతుకమ్మ సంబరాలు వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేకమైన పూల పండుగలో భాగంగా మహిళలు, యువతులు సాంప్రదాయ వస్త్రధారణలో వివిధ రకాల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను తయారు చేసి ఊరేగింపుగా తీసుకువచ్చారు. పల్లెపల్లెలో, పట్టణ వీధుల్లో బతుకమ్మా బతుకమ్మా ఉయ్యాలో అంటూ పాటలతో, నృత్యాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. ఆలయాల ప్రాంగణాలు, కాలనీలు, బహిరంగ ప్రదేశాల్లో బతుకమ్మలను పోసి, దేవతారాధన చేశారు. పూజల అనంతరం పరస్పరం తీయని వంటకాలను పంచుకొని ఆనందాన్ని పంచుకున్నారు. సాంప్రదాయ, సాంస్కృతిక వాతావరణంలో జరిగిన ఈ సద్దుల బతుకమ్మ సంబరాలు స్థానిక ప్రాంతాలను ఉత్సాహభరితంగా మార్చాయి. మహిళలు బతుకమ్మ పాడే జానపద గీతాలు అక్కడి వాతావరణాన్ని మరింత కళకళలాడేలా చేశాయి.



# మర్యాదపూర్వకంగా తహసీల్దారును కలిసిన లైసెన్స్ సర్వేయర్స్

మునగాల, సెప్టెంబర్ 29(జనంసాక్షి):
ఇటీవల శిక్షణ పూర్తి చేసుకున్న లైసెన్స్ సర్వేయర్స్ మండల తహసీల్దార్ సరిత, సర్వేయర్ సరితరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సోమవారం సన్మానించారు. ఈ కార్యక్రమం లో లైసెన్స్ సర్వేయర్స్ రచ్చ అరుణ, సోమపంగు సాయితేజ, ఈట ప్రశాంత్, మైనారపు గోపినాద్ రెడ్డి, దావు నరేష్, నీలారపు శ్రీశైలం, బుర్రి రాజేష్, తంగెళ్ల రాజేష్, బాదె అక్షయ్, నెమ్మాది వంశీ పాల్గొన్నారు.

# అధికారుల చేతుల్లో లేని ఆలయ భూములను రక్షించాలని కలెక్టర్ గారికి వినతి

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ

మర్రిగూడ, సెప్టెంబర్ 29( జనం సాక్షి)
చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయ భూమి సర్వే నెంబర్ 201 ,201/ప,201ప1/1,201/ప/1/2లో సుమారు102 ఎకరాల దేవాలయ భూములను రక్షించాలని ఇందులో నుండి కొమ్మాయిగూడెం గ్రామం ,రామన్నపేట మండలం యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏర్పాటు చేయనున్న కాలుష్య పరిశ్రమ మరియు వెంచర్ల నిర్మాణానికి దేవాదాయ భూముల నుండి 100 ఫీట్ల వెడల్పుతో సుమారు 5 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి 65 వరకు తారు రోడ్డు నిర్మాణ పనులను అక్రమంగా చేపట్టడం జరుగుతున్నప్పటికీ దీనిపై పలుమార్లు ఎమ్మార్వో, ఆర్డీవో మరియు దేవాదాయ అధికారులకు విన్నవించుకున్న గ్రామస్తులు అందరం పనులను అడ్డుకున్న అదేవిధంగా చేయడం జరుగుతోంది. సర్వేనెంబర్ 199,200 లో నిర్మాణం చేసిన ఉత్సవం హోటల్ యజమాన్యం కొంతమేర దేవాయల భూమి ఆక్రమించుకొని నిర్మాణ చేపట్టడం జరిగింది. ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి పనులను నిలిపివేసి చట్టపరమైన చర్యలు వారిపై తీసుకోవాలని కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా దేవాలయ భూములను రక్షించాలని సోమవారం నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . పది రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని ప్రభుత్వ దేవాదాయ భూములను ఆక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇవ్వడం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏర్పుల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



# హెల్పింగ్ హాండ్స్ వేములపల్లి స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు

వేములపల్లి, సెప్టెంబర్ 29 (జనంసాక్షి):
వేములపల్లిమండలకేంద్రంలో పుట్టి పెరిగి సామాజిక ఆర్థిక స్తోమత కలిగిన ముస్లింలు తమసామాజికవర్గం తో పాటు సమాజంలోని పేద బడుగు బలహీన వర్గాల పేదలకు అవసరమైన సహకారం అందించి సమాజ సేవలు తాము సైతం భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో హెల్పింగ్ హాండ్స్ వేములపల్లి స్వచ్ఛంద సంస్థ ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మహమ్మద్. అమీర్ షరీఫ్ తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో సామాజిక ఆధ్యాత్మిక సేవకార్యక్రమాలు నిర్వహించుటకుసొసైటీని ఏర్పాటు చేసుకొని సొసైటీ ఆధ్వర్యంలో నిరుపేదలకు వైద్య, విద్యా , అవసరాలకు ఆర్థిక సహాయం తదితర సేవా కార్యక్రమాలు అందించడంతో పాటు పేజింటి ఆడపడుచుల వివాహాలకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న తండ్రిదండ్రులకు, సహాయ సహకా రాలు అందించడం, నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత చదువులకు అవసరమైన సలహాలు సూచనలతోపాటు ఆర్థిక సహాయం అందించి వారి అభ్యున్నతికి పాటుపడాలనే ఉద్దేశంతోసొసైటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**హెల్పింగ్ హాండ్స్ వేముల పల్లి స్వచ్ఛంద సంస్థనూతన కార్యవర్గం**

గౌరవ అధ్యక్షులు :మౌలానా అన్వరుల్ హాఖ్ ,మౌలానా మన్నా అలీ సాబ్, మహమ్మద్ కరీముల్లాఖాన్ సాబ్,సలహా దారులు:యూసుఫ్ జలాల్ ఖాన్ సాబ్ , డా. మహమ్మద్ మునీర్ అహ్మద్ షరీఫ్ – ఫ్రెండ్స్ మెడికల్, మహమ్మద్. యూసుఫ్ ఖాన్,అధ్యక్షుడు: మహమ్మద్ అమీర్ షరీఫ్ , ఉపాధ్యక్షులు: మహమ్మద్ అబ్దుల్ రహీం , మహమ్మద్ బాఖర్ ఆలీ, ప్రధాన కార్యదర్శి: డాక్టర్ షేక్ జావిద్ , సహాయ కార్యదర్శులు: మహమ్మద్ రషీద్ , షేక్ లతీఫ్ పాషా ,మహమ్మద్ ఇక్రాముల్ హాక్ ,కోశాధికారి :అబ్దుల్ రెహమాన్ ,విచారణ కమిటీ సభ్యులు: మహమ్మద్ నుస్రత్ అలీ, మహమ్మద్ ముబీన్ ఖాన్ , మహమ్మద్ నవీన్,మహమ్మద్ అహమ్మద్ సాబ్ ,కార్యవర్గ సభ్యులు : మహమ్మద్ సోహెల్ , మహమ్మద్ సలీం , మహమ్మద్ఇమామ్ షరీఫ్ ,కార్యాలయ కార్యదర్శి:మహమ్మద్ జహరుద్దీన్ , లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురుమాట్లాడుతూ ముస్లిం మైనార్టీ వర్గాలలోని పేదలతో పాటు సమాజంలోని ఇతర కులాలు మతాలకు చెందిన పేదల అభ్యున్నతికి సంస్థ పాటుపడాలని అందుకు సంస్థలోని ప్రతి సభ్యుడు అవసరమైన సమయం ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు రావాలని కోరారు.



# కామ్రేడ్ సీనియర్ నాయకుడు ఐతగోని రామచంద్రం ఆశయాలను సాధిస్తాం

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**మర్రిగూడ, సెప్టెంబర్ 29(జనం సాక్షి)** కామ్రేడ్ సీనియర్ నాయకుడు ఐతగోని రామచంద్రం ఆశయాలను సాధిస్తాం అని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు.సోమవారం కామ్రేడ్ ఐతగోని రామచంద్రం దశ దిన కార్యక్రమంలో కామ్రేడ్ నెల్లికంటి సత్యం పాల్గొని స్థూప ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఖుదాబక్షపల్లి గ్రామ శాఖ సీనియర్ నాయకులు కామ్రేడ్ అయితగోని రామచంద్రం పోలీసుల నిర్బంధం జైల్లు గోడవలు ఎన్ని ఎదురైనా కరుడుగట్టిన కమ్యూనిస్టువాదిగా ఆయన త్యాగం వారి పట్టుదల ఎంతో గొప్పది అని అయన అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు పాల్గొని మాట్లాడుతూ ఈ గ్రామంలో పార్టీ ఈ రోజు వరకు ఇంత పటిష్టమైన నిర్మాణం కలిగి ఉండడంలో ఆయన పాత్ర ప్రాముఖ్యమైనది కామ్రేడ్ స్వర్గీయ ఎరజాల రాములు నాయకత్వంలో కమ్యూనిస్టు పార్టీలో చేరి పార్టీ కష్టనష్టాల్లో తన వంతు సహాయ సహ కారం అందించి గ్రామంలో అనేకమార్లు రాములు సర్పంచ్ గా గెలవడంలో సింగిల్ విండో డైరెక్టర్ గా మరియు రెండు సార్లు స్వర్గీయ అయితగోని రోశయ్య గారు కామ్రేడ్ శిరగోని బలరాం గారు ఎంపీటీసీ సభ్యులు గా గెలవడంలో ప్రముఖ పాత్ర పోషించారు. కుమారుడు అయితగోని జంగయ్య కూడా తన తండ్రి నడిచిన బాటలో నడిచి మన గ్రామంలో రెండు మార్లు గ్రామ శాఖ కార్యదర్శిగా పనిచేసి తన వంతు సేవలు అందించడం జరిగింది. అని కామ్రేడ్ అయిత గోని రామచంద్రం మరణించడం బాధాకరం వారి మరణానికి చింతిస్తూ వారి కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలియజేశారు.. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ శిరగోని బలరాం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్,ప్రజా నాట్య మండలి



జిల్లా అధ్యక్షుడు చెల్లం పాండురంగారావు,సిపిఐ మండల కన్వినర్ బుర్ర శేఖర్, బిక్షం రెడ్డి, కళ్లెం యదిరెడ్డి,ఆకుల రఘుమయ్య, ఎరుకలి నిరంజన్, ఇస్కిల్లా మహేందర్ గ్రామశాఖ కార్యదర్శి మేతరీ యాదయ్య,పొట్ట అశోక్,ఎరుజాల మహేందర్,ఈదయ్య తదితరులు పాల్గొన్నారు..



## గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 29(జనం సాక్షి):** మండలంలోని ఇంద్రియాల గ్రామంలో దసరా పండుగ సందర్భంగా మాజీ సర్పంచ్ దొడ్డి అలివేలు గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక పాఠశాల అటెండర్లకు కొత్త బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పండుగలు కేవలం ఆనందోత్సవాలకే కాకుండా, మన చుట్టూ ఉన్నవారితో ఆనందాన్ని పంచుకోవడానికి కూడా వేదిక కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దీరావత్ వెంకటేష్ నాయక్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గా ఎంపికైన పల్లా అఖిల్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** చివ్వెంల మండలం గాయంవారిగూడెం గ్రామానికి చెందిన పల్లా జానకిరాములు చంద్రకళ దంపతుల కుమారుడు పల్లా అఖిల్ ఆదివారం వెలువడిన గ్రూప్- 2 ఫలితాలలో అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారిగా



ఎంపికయ్యారు.సూర్యాపేట పట్టణంలోని సిటీ టాలెంట్ స్కూల్ లో పదవ తరగతి, హైదరాబాద్ లోని కుంట్లూరు నారాయణ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, జేఎన్టీయూ కొండగట్టులో ఇంజనీరింగ్ పూర్తి చేసి గ్రూప్ 2 పరీక్షలకు సొంతంగా ప్రిపేర్ అయ్యారు.తల్లిదండ్రుల సహకారంతో వివిధ రకాల సబ్జెక్ట్ మెటీరియల్స్ ను, సొంతంగా నోట్స్ ప్రిపేర్ చేసుకొని కష్టపడి చదివి మొదటి ప్రయత్నంలోనే గ్రూప్ 2లో ప్రతిభ కనబరిచారు.అఖిల్ తండ్రి జానకి రాములు ఆత్మకూర్ (ఎస్) పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తుండగా,తల్లి గృహిణిగా కొనసాగుతున్నారు.మొదటి ప్రయత్నంలోనే గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన అఖిల్ ను కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు, స్థానికులు అభినందించారు.ఈ సందర్భంగా అఖిల్ మాట్లాడుతూ ఇంట్లోనే సొంతంగా నోట్స్ తయారు చేసుకుని పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయినట్లు తెలిపారు.తన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల సహకారంతో ఉద్యోగం సాధించానని అన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**ఆత్మకూరు (ఎస్ ) సెప్టెంబర్ 29(జనం సాక్షి):** మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకుంటున్నారు. నశింపేట లో %ణజీ% పెట్టి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలాడుతూ పాటలు పాడుతూ సంబరంగా బతకమ్మ ను సగదమ్ముతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మన తెలంగాణ ఆడ బిడ్డల పండుగ బతుకమ్మ.. ప్రపంచంలో ఎక్కడా మహిళలకంటూ ప్రత్యేక పండుగ లేదు. కానీ తెలంగాణ అతివలకు బతుకమ్మ ఆ లోటును పూడ్చింది. తీరొక్క పువ్వును తీసుకొచ్చి అందంగా బతుకమ్మ పేర్చి ఆడపడచులు ఆడిపాడే వేడుక ఇది. ఎంగిలిపూలతో మొదలయ్యే బతుకమ్మ సంబురం తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మతో ముగుస్తోంది. సోమవారం రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా నేలపై పూల సింగిడి విరిసింది. తీరొక్క చెట్టుకు పూసిన పూలతో అక్కాచెల్లెళ్లు పేర్చిన బతుకమ్మలతో వాకిళ్లు కొత్తశోభను సంతరించుకున్నాయి. ఆడ బిడ్డలు బతుకమ్మ ఆటతో ఊరువాడ సందడిగా మారాయి. మహిళలు గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. తొమ్మిది రోజులు కొలిచిన గౌరమ్మను రాత్రి వేళ ????నీటిలో నిమజ్జనం చేశారు. అనంతరం పసుపు, గంధాలు పూసుకుని మహిళలు సత్తుపిండి వాయినం ఇచ్చి పుచ్చుకున్నారు. తమ బతుకును



చల్లగా చూడాలని గంగమ్మ ఒడికి చేరిన గౌరమ్మను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమె పెద్దలు మహిళలు పిల్లలు యువకులు అందరూ చెరువు వద్దకు వెళ్లి బతుకమ్మ ఆడి నిమజ్జనం చేశారు.

# మద్యం దుకాణాల్లో మా వాటా మాకు కావాలి : గౌడ సంఘం నాయకులు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 29,( జనం సాక్షి)** :మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో రిజర్వేషన్ల ప్రాతిపదికన గౌడ్స్ కు కేటాయించిన మద్యం షాపులలో ఇతర కులాలు, ప్రాంతాల పెట్టుబడిదారులు జొరబడితే సహించేది లేదని గౌడ సంక్షేమ సంఘం నాయకులు హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని నిర్మాణంలో ఉన్న గౌడ సంక్షేమ భవనం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షుడు పెద్ది శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు గుండు శ్రీరాములు గౌడ్ లు మాట్లాడుతూ వృత్తిపరంగా కల్లుగీత కార్మికులుగా ఉన్న తమ సంక్షేమం కోసం ప్రభుత్వం వైన్ షాపుల కేటాయింపులలో రిజర్వేషన్ అమలు చేస్తుందన్నారు. కానీ ఆర్థికంగా బలంగా లేని తమ నిస్సహాయ స్థితిని ఆసరాగా చేసుకుని కొంతమంది పెట్టుబడిదారులు గౌడ్ ను బినామీగా పెట్టి మద్యం షాపులు దక్కించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఇకపై అలాంటి వ్యవహారాలు మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో కొనసాగితే సహించేది లేదన్నారు. రిజర్వేషన్లలో గౌడ్స్ కు వచ్చిన మద్యం దుకాణాలు గౌడ్స్ కి చెందాలని ఆరు నెలలుగా కులాన్ని జాగృతం చేస్తూ, అవగాహన కల్పిస్తూ వస్తున్నామన్నారు. ఆర్థికంగా బలహీనంగా ఉన్న గౌడ కులస్తులకు మద్యం టెండర్ దక్కినట్లయితే గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దానిలో భాగస్వాములం అవుతామని, వచ్చిన లాభాలతో మిర్యాలగూడలో గౌడ కులస్తుల ఉపయోగం కోసం పెద్ద ఎత్తున చేపడుతున్న భవన నిర్మాణానికి, కుల సంక్షేమ సంఘానికి వినియోగించనున్నట్లు తెలిపారు.గౌడ్స్ కేటాయించిన మద్యం షాపులలో ఇతరులు జోక్యం చేసుకుంటే మాత్రం అడ్డుకుంటామని ఖరాకండిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం ముఖ్య సలహాదారు గుండు నరేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల రాములు గౌడ్, చొగాని వెంకన్న గౌడ్, మాజీ కౌన్సిలర్ ఉదయ్ భాస్కర్, పందిర్ల అంజయ్య గౌడ్, పెద్ది సైదులు గౌడ్, నర్సింగ్ బలరాం గౌడ్, బోడ పాండు గౌడ్, కొప్పు సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## మృతుల కుటుంబాలను పరామర్శించిన టిఆర్ఎస్ నాయకులు..

**కనగల్, సెప్టెంబర్ 29 (జనం సాక్షి)** మండలంలోని పగిడిమర్రి గ్రామానికి చెందిన వడ్డెబోయిన సోములు, రామచంద్రపురం గ్రామానికి చెందిన ఇ రిగి బీరయ్యలు అనారోగ్యంతో మృతి చెందారు. మృతి చెందిన వార్త ను కుటుంబ సభ్యులు టిఆర్ఎస్ నాయకులు తెలియజేయగా వారుసోమవారం మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కరీం పాషా, కనగల్, జీయడవెల్లి, సింగిల్ విండో చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీను వాస్, మండల పార్టీ అధ్యక్షుడు ఆయుధ గోని యాదయ్య గౌడ్, మాజీ సర్పంచ్ లు కడారి కృష్ణయ్య, మల్లెపల్లి అనిల్, నాయకులు ఎర్ర మాద వెంకటరెడ్డి, ఎర్రోల్ల సంజీవ, బల్లు రి మల్లయ్య, సింగం సత్తయ్య, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, ఎర్రోల్ల ఎల్లయ్య, ఎర్రోల్ల శంకర్, సుంకిరెడ్డి నర్సిరెడ్డి, మృతుల కుటుంబ సభ్యులు ఉన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

○భక్తి శ్రద్ధలతో బతుకమ్మ ఆడిన మహిళలు

○బతుకమ్మ చుట్టు తిరుగుతూ కోలాటాలతో నృత్యాలు







**మణుగూరు, సెప్టెంబర్ 29 (జనంసాక్షి):** చిన్న పెద్ద ఊరు వాడ మణుగూరు మండలంలోని మహిళలంతా సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మహిళలంతా తీరొక్క పూలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చారు. చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు యువతలు అందరూ ఒకచోట చేరి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడి పాడి సంబరాలు చేసుకున్నారు. గ్రామాలు పట్టణాలు కాలనీలలో బతుకమ్మ పాటలతో ఆడి పాడారు.గజ్జ కట్టి కోలాటాలతో మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ నృత్యాలు చేశారు. గ్రామపంచాయతీ పరిధిలో చెరువులు కుంటలు బతుకమ్మ ఆడటానికి పరిసరాలు కార్యదర్శులు దగ్గరుండి ఏర్పాట్లు చూశారు అలాగే మణుగూరు పట్టణంలో మునిసిపాలిటీ ఆధ్వర్యంలో నాయుడు కుంట వద్ద ఏర్పాట్లు పూర్తి చేశారు. సమీప చెరువుల్లో కుంటల్లో బతుకమ్మ నిమజ్జనం చేశారు. అనంతరరం ప్రసాదాలు పంచారు.

# బతుకమ్మ పండుగ రోజు బ్రతుకుపై ఆశ..

○జాయింట్ సర్వేకు ఆదేశించిన కలెక్టర్

○ఎట్టకేలకు ఆదివాసీల కష్టానికి ఫలితం

○హర్షం వ్యక్తం చేసిన రామన్నగూడెం ఆదివాసీలు

○ఎనిమిది రోజులుగా సాగిన ఆదివాసీల దీక్ష



**భద్రాద్రి కొత్తగూడెం. సెప్టెంబర్ 29 జనంసాక్షి :** బతుకమ్మ పండుగ రోజు బతుకు పై ఆశ కలిగినట్లుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రామన్నగూడెం ఆదివాసి ప్రజలకు తీపి కబురు తెలిపారు. ఏళ్ల తరబడి పోరాటాలు చేస్తూ న్యాయం కోసం ఎదురుచూస్తున్న రామన్నగూడెం ఆదివాసీల కోరిక నెరవేరినట్లయింది. చాపల కాలం నుండి పట్టాలు కలిగి ఉన్న భూములను ఫారెస్ట్ అధికారులు రిజర్వ్ ఫారెస్ట్ లో కలుపుకొని వివాదం జరుగుతున్న నేపథ్యంలో ఆదివాసీలు సాగు భూమి కోసం పోరాటం చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మూడు సర్వే నెంబర్లలో జాయింట్ సర్వేకు ఆదేశాలిచ్చారు. దీంతో చిన్న పెద్ద ముసలి ముతక దాదాపు 200 మంది ఆదివాసీలు ఎనిమిది రోజులుగా కొనసాగుతున్న దీక్షను విరమించారు. రామన్నగూడెం గ్రామ రెవిన్యూ సర్వే నెంబర్ :30,36,39 లలో ఉన్న రెవిన్యూ మరియు అటవీ భూముల మధ్య జాయింట్ సర్వే నిర్వహించడం కోసం జిల్లా కలేక్టర్ ఆదేశాలు జారీ చేయటంతో సోమవారం రాత్రి దీక్షను విరమించారు. ఏది ఏమైనా అకొంటుత దీక్షతో గత ఎనిమిది రోజులుగా దాదాపు 200 మంది రాత్రి పగలు ఎండ వాన తేడా లేకుండా చిన్న పెద్ద ముసలి ముతకతో నిరాహార దీక్ష చేసిన ఆదివాసీల ఐక్యతకు నిదర్శనమే కలెక్టర్ ఆదేశాలు అని చెప్పక తప్పదు.

ఈసారైనా కలెక్టర్ ఆదేశాలు మంచి ఫలితాలను ఇచ్చి ఆదివాసీల కష్టాలు తొలగిపోతాయని ఆశిద్దాం.



# సూర్యాపేటలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలో సద్దుల బతుకమ్మ సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పాల్గొన్నారు.పట్టణంలోని రైతు బజార్ తో పాటు శ్రీశ్రీనగర్, 30, 43 వార్డులలో జరిగిన బతుకమ్మ వేడుకలలో ఆయన పాల్గొని తెలంగాణ ఆడపడుచులు అందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.మహిళలు, చిన్నారులు సెల్ఫీలు దిగి సందడి చేశారు.



# ఆగామోత్కూర్ పాలేరు వాగు పై బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలి

## సీపీఎంరాష్ట్ర కమిటీసభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్

**మాడ్గులపల్లి సెప్టెంబర్ 29(జనంసాక్షి):** మాడ్గులపల్లి మండలం ఆగామోత్కూర్ గ్రామంలోని పాలేరు వాగుపై నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిని వెంటనే పూర్తి చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిపిఎం నాయకులురైతులతోకలిసిబ్రిడ్జినిపరిశీలించారు.

ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ చివరి దశలో బ్రిడ్జి నిర్మాణానికి బడ్జెట్ సరిపోలేదనే కారణంతో అర్థాంతరంగానిలిపివేయడంజరిగిందన్నారు.మిగతా బడ్జెట్ టెండర్ ప్రక్రియ పూర్తి చేసి వెంటనే నిధులు మంజూరు చేసి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని కోరారు.బ్రిడ్జి లేకపోవడం వల్ల వర్షాలు వచ్చినప్పుడు వరదల కారణంగా రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయన్నాయని,ముఖ్యంగా రైతులు,గీత కార్మికులు బ్రిడ్జి దాటి పోయే పరిస్థితి లేకపోవడం వలన చుట్టూ 5 కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు.రైతులు తమ పంట పొలాలు, వ్యవసాయ భూముల వద్ద కు వెళ్లేందుకుతీవ్రఇబ్బందులుపడుతున్నారన్నారు.దాదాపు రెండు ఏళ్ల నుండి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయకపోవడం బాధాకరం అన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరైన తర్వాత నిర్మాణ పనులలో కాంట్రాక్టర్ అలసత్వం వహించకుండా వీలున్నంత తొందరలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని కోరారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు దృష్టి సారించి ఆగామోత్కూర్ పాలేరు వాగుపైన బ్రిడ్జి నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.త్వరలో సంబంధిత ఉన్నతాధికారులు, మంత్రిని కలిసి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్,మండల నాయకులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి,పుల్లెంల శ్రీకర్,చారి,పతాని శ్రీను శాఖ కార్యదర్శి బంటు రాజు లతో పాటు రైతులు అండెం గిరి,బంటు సైదులు,పిల్లల మధు,దాసరి శ్రీను, రవి,కోల నాగేష్,పల్ల భిక్షం,బంటు శ్రీను,నాగేష్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**సూర్యాపేట (జనంసాక్షి):** దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సూర్యాపేట మున్సిపాలిటీ 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కోడి శివ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని 25వ వార్డులో దుర్గామాత నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని నాలుగో వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద మహాచండీ హోమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చండీ హోమం అనేది శక్తివంతమైన హోమం అని అన్నారు.జీవితంలో అడ్డంకులు తొలగడానికి,అన్ని పనులలో విజయం సాధించడానికి ఈ హోమం శుభప్రదమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నేతి సురేష్, పెంద్యాల మణి కుమార్, నేతి వేణు, శ్రీరామదాసు ప్రశాంత్, శబరీ, మహేష్, సాయి,నరేష్, పవన్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం నేత్రనిధికి నేత్రదానం

## ○ ఆదర్శంగా నిలిచిన చేకూరి కుటుంబ సభ్యులు



**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 29 (జనంసాక్షి):** చనిపోయిన కొద్ది సమయంలోనే తన తండ్రి నేత్రాలను నేత్రాన్నిధికి దానం చేసిన మృతుడు కుటుంబ సభ్యులు సభ్యులు గ్రామ ప్రజలకు బంధువులకు ఆదర్శంగా నిలిచారు పూర్తి వివరాల్లోకి వెళితే ఎదలాపురం మున్సిపాలిటీ పరిధిలోని గుదిమల్ల గ్రామానికి చెందిన చేకూరు తిరుపతయ్య వయస్సు 75 అనారోగ్య కారణంగా సోమవారం తెల్లవారుజామున గ్రామంలో మృతి చెందడం జరిగింది తిరుపతయ్య బతికి ఉన్న సమయంలో నిత్యం తన వంతు పరోపకారం చేయిస్తూ తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు అయితే తన తండ్రి చనిపోయిన తర్వాత సైతం అదే వారు వాడి కొనసాగించాలని ఉద్దేశంతో మృతుడి కుమారులు చేకూరి గోపాలరావు నాగేశ్వరరావు నరేంద్ర కుమార్ కుమార్ కాంపాటి పుల్లమ్మ లు తమ పూర్తి అంగీకారంతో కొట్టా సరిత లయన్స్ క్లబ్ నల్గొండ వారి ప్రోత్సాహంతో చనిపోయిన కొద్ది వ్యవధిలోని ఖమ్మం నేతల నిధికి తన తండ్రి నేత్రాలను దానం చేశారు మృతుడు కుమారులు తీసుకున్న నిర్ణయం పట్ల గ్రామ ప్రజలు బంధువులు మృతుడు కుటుంబ సభ్యుల నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట లో ఆన్లైన్ లో ధరఖాస్తు చేసుకున్న మైనారిటీ మహిళలకు 83 కుట్టు మిషన్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..

## సిపిఐ నాయకురాలు పరుచూరి రాధమ్మ మృతి

### సిపిఐ నేతల నివాళి



**ఖమ్మం, సెప్టెంబర్ 29(జనం సాక్షి)** ఖమ్మం సిపిఐ సీనియర్ నాయకురాలు పరుచూరి రాధమ్మ (82) మృతి చెందారు. సోమవారం సిపిఐ నేతలు ఆమె మృతదేహానికి ఖమ్మంలోని ఆమె స్వగృహంలో పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రాధమ్మకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. 1977లో ఇప్పటి రఘునాథపాలెం మండలంలోని వి. వెంకటాయపాలెం గ్రామంలో పరుచూరి ఆదినారాయణ, పరుచూరి లక్ష్మి నారాయణ అనే సోదరులను రాజకీయ ప్రత్యర్థులు హతమార్చారు. అమరులలో ఒకరైన పరుచూరి -లక్ష్మి నారాయణ సతీమణి పరుచూరి రాధమ్మ దశాబ్ద కాలానికి పైగా హైదరాబాద్లోని సిఆర్ ఫౌండేషన్లో తమ శేష జీవితాన్ని -గడిపారు. కొద్ది రోజుల క్రితం తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో ఖమ్మం తీసుకు వచ్చారు రాధమ్మ తన జీవిత కాలం కమ్యూనిస్టు పార్టీ పురోభివృద్ధికి కృషి చేశారు. ఆమె మృతి వార్త తెలిసిన వెంటనే సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, పరుచూరి లక్ష్మి నారాయణ సోదరులు పరుచూరి సూర్యనారాయణ, కుమారుడు పరుచూరి రాధాకృష్ణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కె జానిమియా, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, ప్రముఖ వైద్యులు పరుచూరి వెంకటేశ్వరరావు, సిపిఐ రఘునాథపాలెం మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, సొసైటీ ఉపాధ్యక్షులు రావెళ్ల శ్రీనివాసరావు, రావెళ్ల సురేష్, వాసు తదితరులు నివాళులర్పించారు.

## ఐదున సిపిఐ శత వసంత సభ

# సన్నాహాక సమావేశం

**హాజరుకానున్న రాజా, నారాయణ, పువ్వాడ**

**ఖమ్మం, సెప్టెంబర్ 29 (జనంసాక్షి)** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వసంతాల ముగింపు సభకు సంబంధించి ఆహ్వాన సంఘ -సన్నాహాక సమావేశం అక్టోబర్ ఐదున ఎస్ఆర్ గార్డెన్స్లో జరుగుతుందని సిపిఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా బాధ్యులు ఎస్, సాబీర్ -పాషా, దండి సురేష్ లు నేడొక ప్రకటనలో తెలిపారు. ఆహ్వాన సంఘ సన్నాహాక సమావేశం ఐదున మధ్యాహ్నం మూడు గంటలకు జరుగుతుందని ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షత వహిస్తారన్నారు. -ఆహ్వాన సంఘ సన్నాహాక సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా, గౌరవ అతిథులుగా బినాయ్ విశ్వం, కె. నారాయణ, అజీజ్ పాషా, పువ్వాడ నాగేశ్వరరావు, చాడ వెంకటరెడ్డి హాజరవుతారని పాషా, సురేష్ లు -తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఆహ్వాన సంఘ సమావేశానికి సిపిఐ జాతీయ కార్యదర్శులు పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ, తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి ఎం. వీరపాండ్యన్, పుదుచ్చేరి రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీం, కర్ణాటక రాష్ట్ర సిపిఐ రాష్ట్ర కార్యదర్శి -సుందరేష్, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పర్ష పద్మ, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు శ్రీనివాస్, ఈటి నర్సింహా, బాగం హేమంతరావు తదితరులు పాల్గొంటారని వారు తెలిపారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలులి

## ఆళ్లపల్లి మండలంలో ఆడపడుచులు

## రంగురంగుల బతుకమ్మలతో ఆటపాటలు

**ఆళ్లపల్లి మండలం సెప్టెంబర్ 29 (జనంసాక్షి)** మండల పరిధిలోని అన్ని గ్రామాలలో మహిళలు రంగురంగుల పూలతో సద్దుల బతుకమ్మని అలంకరించి ముస్తాబైన మండపాలలో బతుకమ్మలను ఉంచి బతుకమ్మల చుట్టూ ఆటపాటలతో ఆడుతూ పాడుతూ గంగమ్మ ఒడిలోకి బతుకమ్మలను నిమగ్నం చేయడం జరిగింధి ఆలపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై ముత్తినేని సోమేశ్వర్ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా రక్షణ కల్పించామని తెలిపారు.



# 48వ డివిజన్ లో సమస్యల తాండవం

## త్వరలోనే పరిష్కరిస్తాం..

### మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య..

### ఖమ్మం డివిజన్ సీపీఎం కార్యదర్శి వై.విక్రమ్



**ఖమ్మం, (జనంసాక్షి) :** ఖమ్మం నగరంలోని 48వ డివిజన్ లో అనేక సమస్యలు తాండవం చేస్తున్నాయని సీపీఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో ఇటీవల డివిజన్ లో పాదయాత్ర నిర్వహించి,ప్రజా సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు.ఆ సమస్యల పరిష్కారం కోసం సోమవారం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యకు సీపీఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా విక్రమ్ మాట్లాడుతూ...48 వ డివిజన్ లోని సారథి నగర్,గణేష్ నగర్ ఇతర కాలనీల్లో సీసీ రోడ్లు,డ్రైనేజీలు,విద్యుత్ స్తంభాలు, వీధిలైట్లు, తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని కమీషనర్ దృష్టికి తీసుకెళ్ళామన్నారు. జనవాసాల మధ్యగల ఖాళీ ప్రదేశాల్లో పిచ్చి మొక్కలు, చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తున్న దని, పిచ్చి చెట్లను తొలగించి ఖాళీ ప్రదేశాలను శుభ్రం చేయించాలని కోరామన్నారు. మేకల బిక్షమయ్య ఫంక్షన్ హాల్ నుంచి దానవాయిగూడెం వెళ్లే రోడ్డును వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు.రోడ్డుపై భారీ గుంతలు ఉండటం వలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని తెలిపారు. మున్నేరుకు సైడ్ వాల్ నిర్మించేందుకు దానవాయిగూడెం పార్కు సమీపంలో కాంక్రీట్ మిక్చర్ యూనిట్ నెలకొల్పడం వలన టిప్పర్లు, డంపర్లు ఈ రహదారి వెంట నిత్యం తిరుగుతూ ఉండటం వలన రోడ్లన్నీ ధ్వంసమై,చిన్న వాహన దారులు భయాం దోళనకు గురవుతున్నారని కమీషనర్ కు తెలియజేశామన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు, మహిళలు నిత్యం సంచరించే రహదారి కావడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు.రోడ్డుకు తాత్కాలికంగా మరమత్తులు చేసి,త్వరితగతిన పూర్తి స్థాయిలో నూతన రోడ్డు నిర్మించాలని కోరామన్నారు.రహదారి వెంట సైడ్ డ్రైన్ లను నిర్మించి,సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కమీషనర్ కు విజ్ఞప్తి చేశామన్నారు. మేకల నారాయణ నగర్ ఆర్చి సెంటర్ లో నిత్యం రాత్రి సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని,వెంటనే అక్కడ లైటింగ్ ను ఏర్పాటు చేయాలని కోరారు.విజ్ఞప్తులను విన్న మున్సిపల్ కమీషనర్ సానుకూలంగా స్పందించారు.సాధ్యమైతంత త్వరలో డివిజన్ పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తామని,అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయా సంబంధిత విభాగాల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. త్వరలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఎం బృందానికి హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్,త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు, నాయకులు తోకల బాబు,మద్దెల పుల్లారావు,పెద్దప్రోలు రామకృష్ణ, శ్రీధర్, హన్మంతురావు,చంద్రశేఖర్,గుమ్మడి భిక్షం తదితరులు పాల్గొన్నారు.